

నిలో ఖేరీ కాందిశీక పునరావాస కేంద్రంలో అనేకమంది కాందిశీకులకు ఆవాసాలు కల్పించబడివున్నయ్ ఫ్యాక్టరీల లోనూ, కర్మాగారాలలో తమంత తాము ఉద్యోగాలు సంపాదించుకోవడానికి అనువుగా సాంకేతిక విద్యలూ, వృత్తి విద్యలూ నేర్పబడుతున్నయ్ కాందిశీకుల కుర్రవాళ్లు ఆటవస్తువులు తయారు చేయటం నేర్చుకుంటున్నారు

చాందా జిల్లాలోని వివాద్ కాందిశీక పునరావాసకేంద్రం మూల్తాన్‌నుంచి వచ్చిన నూరు వ్యావసాయిక కుటుంబాల వారికి ఇక్కడ వృత్తి చూపించారు వృద్ధుడు కొంచెం స్థాయి చిక్కి శాంతిగా హుక్కా పీలుస్తున్నాడు

కాందిశీకుల పునరావాసం

ప్రభుత్వకార్యకలాపాల సింహావలోకనం

భారతప్రధాని జవహర్లాలు నెహ్రూ నాలుగు మాసాల క్రితం లండనుకు బయలుదేరకముందు కాందిశీకులతో ప్రసంగిస్తూ, 'కాందిశీకుల పునరావాసంవంటి దుర్భర సమస్యను ఇండియా ప్రభుత్వం ఎదుర్కొలేదని చెప్పారు

ఈ సమస్యను గురించి ఇంతవరకు ఏమి చర్య తీసుకోబడిందో తెలుసుకోవడం అవసరం

దేశవిభజన జరిగిన మొదటి సంవత్సరం ప పాకిస్తానునుండి అసంఖ్యాకులైన హిందువులూ సిక్కులూ ఇండియా చేరారు డెన్మార్కు, హాలాండు స్విజర్లాండు మొదలైన దేశాల జనాభాకు తుల్యమైన ఈ కాందిశీకులకు శిబిరాలూ ఆహారమూ ఇతర అవసరాలూ మొదలైనవి ఏర్పాటు చేసిభారం ఇండియా ప్రభుత్వంపై పడింది ఈపని విజయవంతంగా సాగడానికి కాందిశీకులను గురించి ప్రభుత్వానికి తగిన వివరాలు లేకపోయినవి కాందిశీకు లెందున్నారు ఏయేరాష్ట్రాలలో ఎంతమంది ఉన్నారు వారి పాకిస్తానులో నీ వృత్తులూ ఉండేవారు అన్న వివరాలను ప్రభుత్వంవారు 1948 ఆఖరులో సంపాదించ గలిగారు వివిధ రాష్ట్ర సంస్థాన ప్రధానులు సమావేశమై ఏ రాష్ట్రంలో ఎంతమంది కాందిశీకులకు పునరావాసం కల్పించ వలసినదీ నిర్ణయించారు ప్రభుత్వ పునరావాసశాఖ ఏర్పాటు చేసి ప్రణాళికలు తయారుచేశారు వీటికి కావలసిన ధనం మంజూరు చేశారు

అంచనాల వివరాలు

వివిధ రాష్ట్రాలలోనూ సంస్థానాలలోనూ ఉన్న కాందిశీకుల సంఖ్య 44 24,000 – 8 51,800 కుటుంబాలు 1,48,9 0 కుటుంబాలు శిబిరాలలోనూ 47 800 కుటుంబాలు సత్రాలలోనూ, 1 59 400 కుటుంబాలు కొన్న అద్దెకు తీసుకొన్న ఇళ్ళలోనూ 4 61,100 కుటుంబాలు తాత్కాలికంగా స్వాధీన పరచుకొన్న ఇళ్లలోనూ ఉంటున్నారు

7 48 800 మంది కాందిశీకులు ఆర్జనా శక్తి కలవారు వీరిలో 2 45 100 మంది వ్యవసాయకులు పట్టణాలలో ఉద్యోగాలు చేసేవారు 4 82,800 ఈ 7 న్నర లక్షల మందిలోనూ ఇండియాలో ఆర్జన చేసుకుంటున్నవారు 5 లక్షలమంది మాత్రమే

పునరావాస విధానం

తూ పంజాబులోనూ సంస్థానాలలోనూ ఇండియా వదలిపోయిన వారి భూములు లండడంచేత వ్యవసాయక కాందిశీకుల పునరావాసం తేలిక అయింది తూ పంజాబులో 2 72 600 కుటుంబాలకు దాదాపు 30 లక్షల ఎకరాల భూమి, ఖర్చులకుగాను అప్పుగా 23 867,700 రూపాయల రొక్కమూ ఇవ్వబడింది

ఆగ్వారు సంస్థానంలో 5 వేల కుటుంబాలు ఇది రక్షణ్య సాయం చేసుకుంటున్నవి ఇంకా 6 వేల కుటుంబాలకు భూవసతి చూపవలసి ఉన్నది వివిధ రాష్ట్రాలలో అనేక వేల కుటుంబాలకు భూమి ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి

ప్రస్తుతం 14 లక్షలమంది కాందిశీకులు ఇండియా వదలిపోయినవారి ఇళ్ళలో నివసిస్తున్నారు 8 లక్షలమంది కొరకు ఇళ్లు నిర్మించవలసి ఉన్నది

ప్రతి కాందిశీక కుటుంబానికి ఇళ్లుగాని, స్థలంగాని వీ ర్పాటు చేస్తామని కిందటి ఏడు ప్రభుత్వం వాగ్దానం చేసింది దీనికిగాను తయారుచేయబడిన ప్రణాళికలు అమలు జరుగుతున్నవి కల్యాణ్, గాంధీధామ్ మొదలైనవి మోడీనగర్, రాజపుర్రా, ఫరీదాబాదు, కాల్కాజీలాంటి కాందిశీక నగరాలు నిర్మించబడుతున్నవి అనేక రాష్ట్రాలలోనూ సంస్థానాలలోనూ కాందిశీకుల కొరకు గృహనిర్మాణ జరుగుతున్నది

గృహనిర్మాణ ఫరికరాల కొరత తీవ్రంగా ఉండడం చేత ఎర్రక్రమల, సప్లయీ శాఖవారు వీటిని అందించడానికి ప్రత్యేక ప్రయత్నం చేస్తున్నారు ఇప్పటికి 28 వేల టన్నుల ఉక్కూ 6 వేల టన్నుల సిమెంటు రెండులూ 9 లక్షల అడుగుల గొట్టాలు అందజేయబడినవి ఢిల్లీ కొరకు ప్రత్యేకంగా 15 700 టన్నుల సిమెంటు మంజూరయింది

ఉద్యోగాలు

వ్యాపారం చేసుకొనేవారి డబ్బు అప్పుచ్చి, వృత్తివిద్యల నేర్పి ఎజెన్సీల ద్వారా కాందిశీకులకు ఉద్యోగాలిప్పించి పునరావాస కార్యక్రమాన్ని ప్రత్యేకం కొనసాగిస్తున్నది

గతజూలై ఆఖరుకు కాందిశీకులకిచ్చబడిన అప్పు 4 న్నర కోట్లు సంవత్సరాంతంలోగా మరి 4 పావుకోట్లిస్తబడుతుంది ఢిల్లీలోనూ తూ పంజాబులోను కాందిశీకులు ఖాళీ చేసిపోయిన 22 వేల సంఖ్యగల దుకాణాలు పాకిస్థాన వదలివచ్చినవారి పరం చేయబడినవి

దేశమంతటా గల సాంకేతిక విద్యా సంస్థలలో ఇప్పుడు 14 వేల మంది కాందిశీకులు వృత్తివిద్యలు నేర్చుకొన్నారు ఇవేవల ఈ సంఖ్య 20 వేలకు పెంచడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసింది ఇక కాందిశీకుల శిబిరాలలో 11 250 మంది కాందిశీకులు శిబిరాలలో 6 570 మంది స్త్రీలు వృత్తివిద్యలను నేర్చుకొన్నారు ఇంకా కొత్తగా త్రాలు రానున్నవి కాందిశీకులకు వృత్తిశిక్షణ ఇవ్వడానికి 6 గురు జపాను నిపుణులుకూడా రానున్నారు

1 18,000 మంది కాందిశీకులు వీరిలో 4 500 మంది స్త్రీలు కారీలు సంపాదించారు రైల్వేబోర్డువారు కాందిశీకుల కొరకు 15 వేల ఖాళీలు ప్రత్యేకించారు

ప్రతి కాందిశీక స్త్రీనీ విడ్డూరం ప్రభుత్వం భరిస్తున్నది వీరి కొరకు అనేకచోట్ల ప్రత్యేక శిబిరాలు ఏర్పాటైనవి గత ఏప్రిల్ ఆఖరుకు 20 శిబిరాలలో 9 వేల మంది స్త్రీ, శిశువులు రక్షణ పొందుతున్నారు

వివిధ రాష్ట్రాలు సంస్థాన ప్రభుత్వాలు కాందిశీక విద్యార్థులకు అనేక విద్యాసౌకర్యాలు ఏర్పాటు చేసినవి తూ పంజాబు ప్రభుత్వం ఒక్క ఏడాదికిగాను 75 లక్షలు మంజూరు చేసింది విదేశాలలో చదివే వారికికూడా సహాయం ఇవ్వబడుతున్నది ఏప్రిలు ఆఖర రకూ అమెరికాలో ఉన్న 38 మంది విద్యార్థులకింద 82 వేల డాలర్లు, బ్రిటనులో ఉన్న 43 విద్యార్థులకుగాను ఎటా 12 వేల పౌనులూ ఖర్చు చేస్తున్నది జూను 1 నుంచీ హరిజన కాందిశీకుల విషయం అఖిలభారత హరిజన సేవకసంఘము చూస్తున్నది వీరికి కేంద్రప్రభుత్వం ఏటా లక్ష రూపాయలిస్తున్నారు ఢిల్లీలో హరిజన కాందిశీకులకొరకు 500 ఇళ్లు గల పేట నిర్మించి 7 హరిజన కాందిశీక సహకారసంఘాలు రిజిస్టరు చేశారు

సైనిక కాందిశీకుల పునరావాసానికి ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నవి 1949 ఏప్రిలు 25 న ప్రభుత్వ సహాయ పునరావాసశాఖ కేవల పునరావాసశాఖగా మారింది అక్టోబరు 31 అనంతరం ఉచిత ఆహారధాన్యాలు ఇచ్చేపద్ధతి రద్దవుతుంది ప్రస్తుతం ఉచితంగా ఆహారం సంపాదించుకునేవారు ప బెంగాలులో 51 వేలమందీ మిగిలినదేశంలో 8 లక్షలమందీ ఉన్నారు వీరికి పనలు కల్పించడానికి కేంద్రాలు ఏర్పాటవుతున్నవి

పశ్చిమ బెంగాలులో

ప పాకిస్తాను కాందిశీకుల సమస్య కంటె తూ పాకిస్థాను కాందిశీకుల సమస్య చాలా తీవ్రమైనది 1949 జూను ఆఖరుకు 16 5 000 మంది కాందిశీకులు తూ పాకిస్థానునుంచి వచ్చారు వీరిలో 9,72 000 మంది కలకత్తాలోనే ఉన్నారు అస్సాము, త్రిపురా, కూచి బిహారులకు పోయిన వారి సంఖ్యకూడా కలుపుకొంటే 19 లక్షల

1948 అక్టోబరుకు ఉచిత భోజనం పొందుతున్న వారిసంఖ్య 2 లక్షలు గత జూను ఆఖరుకు వీరి సంఖ్య 84,500 కు తగ్గించబడింది

తూ పాకిస్తాను నుంచివచ్చిన కాందిశీకులేగాని ఆక్కడికి పోయిన వారులేరు వీరిని ధరి చేసే శక్తి ప బెంగాలుకు లేదు అయినా ఈ రాష్ట్రం కాందిశీకుల పునరావాసానికి కొంత ప్రయత్నం చేసింది 6 వేల కుటుంబాలకు భూమి ఇవ్వడానికి 2 వందల కుటుంబాలను అండమాను దీవులకు పంపడానికి ఏర్పాట్లు జరిగినవి గ్రామాలలో 14,600 మంది పనివారికి పునరావాస సౌకర్యాలు మంజూరయినవి

ఇళ్లుకట్టుకొనడానికిగాను 31 న్నర లక్షల రూపాయలు ప్రభుత్వ కాందిశీకులకు అప్పిచ్చింది కలకత్తాకు 28 మైళ్ల దూరంలో ఒక నగరం నిర్మించడానికి 8 వేల ఎకరాలు ప్రత్యేకించబడింది ఇందులో 12 వేల ఇళ్లుకడతారు

ప పాకిస్తాను కాందిశీకులకు ఇచ్చినట్లుగానే తూ పాకిస్తాను కాందిశీకులకు కూడా అనేకవిధాలుగా సహాయం జరుగుతున్నది ఈ కార్యక్రమం కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వంవారు ప బెంగాలు ప్రభుత్వానికి మొదట రెండు కోటు అప్పిచ్చారు గత మే నెలాఖరుకు ప బెంగాలు ప్రభుత్వం కాందిశీకులకు 58 లక్షలు అప్పిచ్చింది

కాందిశీకుల పునరావాసం కొరకు ఇప్పటికే దాదాపు 25 కోట్లు ఖర్చయింది కాందిశీకులకు అప్పుకింద మరి 23 కోట్లు మంజూరయి ని

హాస్యరచన

నా కిష్టం లేనివి

ఈయన అర్థశాస్త్రం చదువుకొని ఇటువంటివాటిమీద ఎందుకు వ్రాస్తాడో అనుకుంటారు మీలో కొంతమంది ఇంకొంతమంది ముద్దిమంతులు—అంటే తెలివి అట్టే లేనివాళ్లు—వీడికి అసలు అర్థశాస్త్రం రాదనుకుంటారు వీళ్ళని సమాధానపరచాలంటే అర్థశాస్త్రంమీద ఒక వ్యాసం వ్రాయాలి కాని అటువంటిది నాకు ఇష్టంలేని విషయాల్లో ఒకటి—చేతకాక కాదు, ఇష్టంలేక చేసుకున్నాం కదా అని పెళ్ళాలతో ఎంగ కొంతమంది కాలక్షేపం చేస్తూంటారో, అలాగే నేనుకూడా చదువుకున్నానుకదా అనిఅర్థశాస్త్రంతో కాలక్షేపం చేస్తూంటాను అయిష్టానికి కారణంలేదా అంటే, ఉంది స్పష్టంగా అది ఇది అర్థంలేని దేశంలో అర్థశాస్త్రానికి అర్థంలేదు దీన్లో మీకు నమ్మకం లేకపోతే అది మీపాపం! నిర్హేతుక దురభిప్రాయాలంటే నాకిష్టంలేదు కనక నాకారణం నేను చెప్పేశాను

పోనీ, ఇది పోతే పోయిందికాని అసలు ఇటువంటివాటిమీద వ్రాయవెందుకని అంటారా కొంతమంది ఇది మంచి ప్రశ్న 'తనకి తెలియదని తెలుసుకున్నవాడు విద్యార్థి—వాడికి పాఠం చెప్పవచ్చు అని ఒక అరబ్బీ సామెత దానిప్రకారం చెప్తున్నాను ఆత్మజ్ఞానంకోసం జనకుడికి మన వేదాంతులు చెప్పనది, రామకృష్ణుడు చెప్పనది రమణమహర్షి చెప్పేది ఇంకా వరు చెప్పాల్సినవన్నీ చెప్పబాయ్యేది 'నిన్ను నీవు తెలుసుకో' అనేకదా? వేదాంతం బోధించటం నా ఉద్దేశ్యం కాదు బోధిస్తే రానివిషయాల్లో అదొకటి చెప్తే రానిదాన్నితన్నిఅవలంబింప జేయించవలసిందేగాని, పారంచ్పు నైతికంగా మార్చడమంటే నాకిష్టంలేదు కాని "నువ్వు అంటే ఏమిటో చెప్పాల్సి వస్తుంది, 'నువ్వు అంటే నీ ఇష్టాలు, నీ అయిష్టాలూను అందులో అయిష్టాల్ని గురించి తెలుసుకుంటే, అప్పటికి మిగతా వన్నీ ఇష్టాలన్నమాటే పైగా నే వ్రాసింది

శ్రీ బి వి రామనర్సు,

చదివిన తర్వాత, మిమ్మల్ని మీరు పరీక్ష చేసుకుంటే ఎన్ని అయిష్టాలకు చర్చుకొని వస్తూ ఎన్నిటిని భరిస్తూ ఈ ప్రపంచం మీద ఇష్టపడి మోహపడి, మీరు తిరుగుతున్నారో మీకే తెలుస్తుంది అప్పుడు మీలో వున్న ఔదార్యం నీచత్వం ఎరికి తనం, శౌర్యం, నీతి అవినీతి మొదలైన మంచి చెడ్డలు తెలుస్తాయి నీగుణాలునీకు తెలిసిన తర్వాత నిన్ను నీవు తెలుసుకున్నట్లే నిన్ను గురించి నేను చెప్పలేను గనక నన్ను గురించే నేను చెప్పుకుంటున్నాను

దినమలినాంగుడైన హీనుడీప్తయు
ప్రాయము తప్పనాతియున్
వనరుహశూన్యమౌ కొలను
గర్ణితరూపు నిరక్షరాస్యుడున్
ధనపరుడైనరాజు గతతంబును
లేమికి గుందుసాధువున్
జనతతి చెంత దుర్జనుడు శ
ల్యములేడివివామనంబునన్

ఈ పద్యంలో మహనీయుడైన భర్తృహరి జనసామాన్యానికి ఇష్టంలేని విషయాన్ని గురించి చెప్పాడు మొత్తంమీద ఈ పద్యంయొక్క తాత్పర్యం అందంలేని వాటిమీద మంచితనంలేనిచోట, మనిషి తన ఇష్టతను చూపెట్టడని, "కల్యములేడివి నామంబునన్" అన్నాడు గక అయిష్టత బాధనకూడా కల్గిస్తుందని మనం ఊహించుకోవాలి నా విషయంలో అయిష్టమైన వస్తువులు విషయాలు బాధకలిగించవు మీకైనా కలిగించకూడదు కూడాను అయిష్టతవల్లబాధకలిగించుకుంటే, బాధపడేది మనస్సు బాధపడుతే దేహం పాడవుతుంది ఈ స్థితి తప్పించుకోటానికి ఒకటేమార్గం ఉంది—మనకు అయిష్టత కలిగించే విషయాలు ఉన్నప్పటికీ అవి లేనట్టే భావించుకోవాలి లేకపోతే, శక్తి వుంటే వాటిని అణగగొట్టాలి విచక్షణ బుద్ధి చాలా తక్కువ అవటంచేత మన పాటకపు జనానికి అయిష్టాలుకూడా చాలా తక్కువ అందుచేత మనకంటే వాళ్ళకి సుఖం ఎక్కువ

ఇంకొక విషయం నాకూ మీకూ కూడా కొన్ని అయిష్టాలకు కారణాలుండవు నాకు వంకాయకూరంటే ఇష్టం లేదు—కారణం నాకే తెలియదు ఇట్లాగే ఒకళ్ళని ఒకళ్లు ఏ మాత్రమూ యెరగకపోయినా, ఒక్కొక్క మనిషిని చూస్తే ఒక్కొక్క మనిషికి యిష్టం ఉండదు వాడముఖంచూస్తేనే మండుకొస్తుంది అవతలవాడికి మనల్నిచూస్తే అవతలవాడికికూడా అలాగే ఉంటుందో లేదో తెలుసుకోవాలని, మీకేమోగాని, నాకు చాలాకుతూహలంగా ఉంటుంది' మన స్వభావంలేనే కాదు మాటలంటే కూడా, నాకు చాలా అయిష్టం ఎందుకో తెలియదు ఇంగ్లీషుభాషలో "రిపర్కషన్స్" అన్నమాట వింటుంటే వళ్లూ జర్జరలూ నా ఒంటిమీద పాకినట్లుంటుంది ఇవన్నీ నిర్హేతుకాలు కాబట్టి దురభిప్రాయాలక్రిందకు వస్తాయి వీటి అంతరార్థం వీటిని మనం ఆత్మపరీక్ష చేసుకొని అంతరింప జెయ్యటం మంచిది అభిప్రాయాల్ని పెంపొందించుకోటానికే మనకు అధికారం ఉందిగాని దురభిప్రాయాల్ని వృద్ధిచేసుకునే అధికారం లేదు అయినా నాకు సకారణమైనవని తోచిన అయిష్టాల్ని కొన్నిటిని వివరిస్తాను

అవుతే కొన్నిసంగతులు చాలాపెద్ద విషయాలనడంచేత వాటికి కారణాల్ని చెప్పాలంటే చాలాచోటు పట్టుతుంది అందుచేత అయిష్టాల్నిమటుకే చెప్పి ఊరుకుంటాను ఇటువంటివాటిల్లో ముఖ్యమయినవిషయం దేవుడు దేవుడంటే నాకు పరమఅయిష్టం ఇక్కడ ఒకహెచ్చరిక చెయ్యాలి—దేవుడుఅంటే మీఅందరి భావనల్లోఉన్న దేవుడేనని నమ్మలేకపోవటమే ఈ అయిష్టానికి కారణం నమ్మకం పోవడానికి చాలా కారణాలున్నాయి లెండి అందువల్ల దాన్నిగురించి చెప్పవీల్లేదు అవుతే, ఈసంగతిలోనూ ఇటువంటి ఇతరవిషయాల్లోనూ ఒకసంగతి చెప్పాల్సి ఉంటుంది మీకుపేర్కొనిన అభిప్రాయానికి గాని లేక మీరు అభిప్రాయం అనుకొంటున్న నమ్మకానికిగాని, తగినహేతువులు మీకు కనుపిటక, తెలియక, ఇంకొకడికి కనిపించి, తెలిసి, వాడు వాటిని స్పష్టపరచి క్లిష్టవచ్చిన మనఃపరిపక్వంవల్ల వాడి అభిప్రాయాల్ని, నమ్మకాల్ని మార్చకోని, మార్చుకున్నానని బహిరంగంచేస్తే అంతమాత్రాన మీకు వాడిని చెడ్డవాడనేందుకు ఎట్టివాక్కు లేదు ఇలా అని నాఅభిప్రాయాల్ని నేను పట్టుకు కూర్చోను కారణాలు మారుతే అభిప్రాయాలు మారతాయి, మారాలి ఇలా మారకపోవటంవాకు అయిష్టమే అజ్ఞానావస్థలో కారణం తెలియక పోవటమే కారణం అవటం వల్ల దేవుడంటే నమ్మాను జ్ఞానం ఉదయించాక దేవుడున్నాడని నమ్మడానికి ఎంత వెతికినా, పరీక్ష చేసుకున్నా కారణం కనపడక పోవడం వల్ల ఆ నమ్మకంపై అయిష్టత కలిగింది మళ్ళా ఉన్నాడని అనేటందుకు కారణాలు కనపడితే అభిప్రాయం, దాన్ని బట్టి ఇష్టం, మారవచ్చు సహృదయులు భయపడక్కర్లేదు కారణాల్ని అర్థం చేసుకుంటూ అభిప్రాయాల్ని దిద్దుకుంటూండడమే జ్ఞానం అంటే నా అయిష్టాల్లో కొన్నింటిని చెప్తే పేరినపేరి ముద్దలాంటి మీనీతి ముద్ద కరిగిపోయి, మీరు కష్టపడతారేమోనని భయపడేస్తోంది అయినా అతి నీతి పరుడైన ఒక పాశ్చాత్యుణ్ణి అండగా చేసుకొని మచ్చుకు ఒక అయిష్టాన్ని చెప్తాను నాకు "ఎక్కడ ఉన్నారో తెలియకుండా వాన నీరు పోయే గొట్టాల లాంటి దేహాలు గల స్త్రీలను చూస్తే అయిష్టం.

నాకు మనిషి అంటే ఇష్టం—మనుష్యులంటే అయిష్టం అట్లాగే టీ అంటే ఇష్టం టీ పార్టీలంటే అయిష్టం మీరెప్పుడైనా దీన్నిగురించి ఆలోచించారో లేదో తెలియదు గాని మనంచేసే జంతుక్రియలన్నిటిలో మానితనటం ఒక్కటే బహిరంగంగా చేస్తాం ఈవిషయంలో మీకుపోయినంతగా నాకు సిగ్గుపోలేదు అందుచేత నేను ఎప్పుడు టీపార్టీలో పాల్గొన్నా అయిష్టంగానే పాల్గొంటాను ఆర్థికంగా నాకిది పాలా నష్టం నేనొకో రెండు కప్పుల టీకి తింటే తినే ఒకబిస్కట్టుకి మూడురూపాయలు చందా యిచ్చుకోవాలి ఇది ఎంత ఘోరమో మీరే ఆలోచించండి ఇక్కడపోతే ఘోరనేదేమంటే, టీపార్టీల విలువను సాంఘికంగా చూసుకోవాలిగాని తినే వస్తువుల్నిబట్టి కాదని ఈ మాట కొస్తే మీరు చిత్తైపోయినట్టే సాంఘికంగా చూస్తేనే మనటీపార్టీలు రోతకొట్టేది సునితత్వానికి ఏమాత్రమూ గరిష్ఠమని పాశ్చాత్య మరియాదలో ఈ టీపార్టీ ఒకటి పాశ్చాత్యుడు మానవునిలో ఉండే మానవత్వానికిచ్చే

11వ పేజీ చూడుడు

శ్రీ మెహర్‌చంద్ ఖోనా





'ఎనాసిన్'

ట్రేడ్‌మార్కు రిజిస్టరు కావబడినది

"ఎనాసిన్"- నిశ్చయమగు ఉపశాంతికి.

ప్రపంచమంతటా ఆస్పత్రులలోను శస్త్రశాలలలోను దంతవైద్యులవద్దను బాధోపశమనమునకు కీర్తిగాంచిన ఎనాసిన్ బిళ్ల మీకు దానియందుగల బాధ నరికట్టు ద్రవ్యముల నిచ్చును

శాస్త్రీయమగు పరిమాణములలో కలుపబడిన ఫెనాసిటిన్ కెఫీన్ క్వినైన్ ఆసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్ సహకార గుణముతో పనిచేసి తలనొప్పి జలుబు జ్వరము పళ్ళనొప్పులు నరముల ఉద్రేకమువలన ఎక్కువ పనిచేయుట వలన నిద్రలేకపోవుటవలన కలుగు నొప్పులచే బాధపడువారికి తక్షణమే ఉపశమనమిచ్చును

ఇది "ఎనాసిన్" బాధకు శత్రువు

మీకు, బాధపడువారందరికీ తక్షణముగాను, బాధను క్షేమముగా నిశ్చయముగాను తగ్గించి వికారము మందబద్ధకము మాంద్యము మొదలగు లక్షణములను తరువాత కలుగజేయు రెండు బిళ్ళలు అరగ్లాసెడు నీళ్లతో—అమోఘమయిన ఉపశమనము కొద్ది సెకండ్లలోనే

"ఎనాసిన్"వలన మీరు మోసపోరు

ప్రతి చోటను 2 బిళ్ళల పొట్లముగాని 12 ట్యూబులుగాని లేక 50 బిళ్లలుగల సీసాలుగాని దొరకును

ఇండియాలో తయారుచేయువారు

జియోఫ్రేమేనర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి కలకత్తా మదరాసు ఢిల్లీ

వైట్‌హాల్ ఫార్మకల్ కంపెనీ న్యూయార్కు యు ఎస్ ఏ వారినుండి లైసెన్సు పొందబడి



దేశభక్తుని అంతిమయాత్ర





నవ్యాంధ్ర చిత్రకళ

(9వ పేజీ తరువాయి)

తయన దర్శనము చేద్దామని బయలు దేరాను కాలినడకను కానుమూలు అనే కుగ్రామవాసికు వచ్చి ఇంకా చిరివాడ ఎంత భారము ఉన్నదని ఒకరైతును అడిగాను అదుగో! అముసుగు వెనకాలే అన్నాడ అన్ని మూగాణి భూములు గ్రీష్మతాపానికి వీటలుతీసినై ఒక్కడా నిలువనీడ కారకలేదు గాలుపు తిరిగింది రామమూర్తిగారి బొమ్మలు చూడాలనే కోరిక అన్నింటిని జయించింది ఇంకా ఊరు రెండుమైళ్ళుంది కొంతదూరం వెళ్ళాక నాహము వేసింది పమిపంలోనే గడ్డికప్పిన పూరిగుడిశ చూచాను లోపలికి వెళ్ళి తాటికాయలోఉన్న చల్లనినీరు తాగి దప్పి తీర్చుకున్నాను అందులో కులకమంచంపైన ఇద్దరు బుడతలు హాయిగా నిద్దురపోతున్నారు ఒకడునాలికిడికి లేచి "ఏఊరండి దొరగారు అన్నాడు అబ్బాయి శిలూరి రామమూర్తిగారి ఇంటికి తీసుకవెడతావా! మాది ఈ ఊరుకాదన్నాను అచ్చినవాడు ఎరే! నడరండి నాంతి ంచి కర్రకు తగుల్తుకొని ముందు వారి తీశాడు రామమూర్తిగారి ఇంటి దాకా వచ్చి గుమ్మందగ్గిరనన్ను దిగబెడిచి వెళ్ళాడు తలుపు తెరిచి ఉంది పరాపరి లోపలికివెళ్ళాను హాలధ్యంతో ఆరోజంతా ఆనందంగా గడిపాను ఆయనచిత్రములు చూచి ఆశ్చర్యచకితుడ నయ్యాను రామమూర్తిగారినలె ఉత్తమశ్రేణికి చెందిన చిత్రకారులు ఈదేశములో మారుమూలల ఇంకా ఎందరు ఉన్నారో అనిపించింది నిండుకుండ తొణకదు అన్నట్లు ఆయన అల్లా ఉండటం లో నూ ఎంతో నిండుదనాన్నది ఎరి ఈయనను సమకాలికులు మెచ్చలేదా! తగిన ప్రోత్సాహాము దేశంలో లభించలేదా! ఈయనలోని సృజనాకాశలను నిలుపుగట్టిన నిపుణులా ఉండి దేశమేమో పాశ్చాత్య రీతి ప్రభావము సోకి ఎలిగిపోయింది ఏనాడు ఏ ప్రతిభావంతుని మకాలికులు మెచ్చుకున్నారుట ఒక రవ్యమైన వరిమెలకి రాగి పైరులో మొలిచి ట్లు మొన్నటి వరకు పారతం త్రంలోమగ్గిపోయిన దేశంలో రామమూర్తిగారి కళాజిజ్ఞాస ప్రజ్వరిల్లలేదు ఎన్నో నిరుత్సాహకరమైన పరిస్థితులు ఈయన ప్రతిభకు ఆ తరాయము కలిగించినవి నేటి చిత్రకారునికి ఉత్సాహశక్తి లోపించితే సర్వనాశనం లోపించినట్లే ఇంటా బైటా ఉత్సాహజనకమైన పరిస్థితులు కలిసివస్తే కళాశీలి ఎంతైనా పని చేయకలుగుతాడు కాని ప్రతికూల పరిస్థితులను కూడా నిగ్రహించి కృషిచేయగలిగినవాడు కళాశీలిగాని అంతరశక్తులు సద్వినియోగపరుతాయి జీవితము ఎటు మళ్లుతుందో ఏమళుపులో ఏ అమృతవాక్కు విన బడి శిల్పికి ఉద్దేశము కలిగించి ఉదాత్తమైన కృషి చేయించుతుందో ఎవరు చెప్పకలరు రామమూర్తిగారి జీవితములో ఎన్నో అవాంతరములు వారి కగాదీక్షకు కలిగి ఉండవచ్చును ఆయన వాటిని ఎత వరకు నిగ్రహించి కళావ్యవసాయములో ఫలోన్ముఖులై నారో అనే తహతహ ఆయన అద్భుతశక్తులను అర్థంచేసుకున్న సహృదయునికి కలుగకమానదు వీరి తండ్రి గారికి ఈయన చిత్రకళ నేర్చుకోవడము ఇష్టము లేకపోయినా చక్రధరికి ప్రియ శిష్యులైనారు చిన్నవాటినించి కుటుంబ భారము ఆర్థికమైనా నాటి మిదు నేటివరకు కళకు ఇతోధిక సేవ చేసూనే వచ్చారు యుగసంధిలో జాతీయతో అనేక అగ్నిపరీక్షలకు తట్టుకొని వచ్చిన చిత్రకారుడని వీరి చిత్రములు చెప్పక చెబుతాయి

వీరు చిత్రకళ నేర్చుకున్న రోజుల లో అంటే దాదాపు 30 ఏళ్ల క్రితము చిత్రకారుడు ఎంతటి ప్రతిభావంతుడైనా దేశంలో అతనికి చలామణి ఉండేది కాదు ఆ రోజుల్లో ఈయన చిత్రకళ ఆరంభిము చేశారంటే - అప్పుడు సంఘములో సర్వాహకులు మనిషించుకున్న లౌకికులకు నీరిపట్ల ఎంతో నిరుత్సాహ ముకలిగి ఉండాలి ఈవిధముగా ఎన్ని ప్రతికూల పరిస్థితులు నిగ్రహించి చిత్రరచన చేస్తూ వచ్చారో అనిపించినది ఆయన ప్రస్తుతము ఉంటూన్న ఇద్దు అపల్లెటూరి వాతావరణముచూస్తే నాకు బమ్మెరపోతనామాత్యుడు స్మరణకువచ్చాడు రామమూర్తిగారికి వ్యవసాయమే జీవనము ఆయన నిరాడంబర జీవితము చిత్రము లోని విశేషమైన ఆదర్శములు, పరిపూర్ణతనన్నింటితో ముస్తునిచేసినవి ఆంధ్ర దేశములో రామమూర్తిగారు, మొక్కపాటి కృష్ణమూర్తిగారు నాకెంతో ఆదర్శప్రాయంగా తోస్తారు అసలు పల్లెటూరి జీవితములోనే ఆనందము ప్రశాంతత ఉన్నాయి ఈ చిత్రకారులిద్దరు పల్లెపట్టు నీడనే జీవితము గడపటంలో ఎంతో ప్రత్యేకత వుంది సేద్యముచేసి రాజనాలు పండించి శిల్పి చిత్రకళలలో ఉత్తమమైన కృషిచేస్తున్నారంటే అంతకు మించిన ఆదర్శ చిత్రకారులెవరో నాకు తెలియదు

మొన్నటివరకు దేశములో స్వాతంత్ర్య సమరముజరిగినది నలుమూలలనించి అనేకమంది విజ్ఞానధనులు, త్యాగమూర్తులు కవులు చిత్రకారులు మహాత్ముని ఎలుపు విన్నారు రామమూర్తి గారి లో కూడా ఆ విశాలభావములు గాఢంగా పనిచేయాయి అవిధంగా జీవితములో వివిధ రంగాలలో ఈయన ప్రవేశించటం జరిగింది ఈయనలో సర్వతోముఖమైనసంస్కారమున్నది అది చిత్రములలో చక్కగా ప్రతిబింబించినది కాని నేటి యువక చిత్రకారులలో ఎందుచేతనో యీ సమగ్రత అంతగా కనపడదు దేశభక్తిలేనట్లవు పడతారు ఈటి సంఘసమస్యలు వీళ్ళను పలుకరించవేమో! అంతా పరాయిదేశములో వలస ఉంటూన్నట్లు ఉంటారు రామమూర్తిగారిలో జాతీయోద్యమము, స్వాతంత్ర్యదీక్ష, సంఘసంస్కరణ అస్పృశ్యతా నివారణ, గ్రామపునర్నిర్మాణము మొదలైన విషయాలు ఎంతో మార్పుతీసుకొని వచ్చినవి అవి చిత్రములకు దోహదకరమైన సంస్కారమునే కలిగించినవి కాని చిత్రకళ ఏ రాజకీయ సిద్ధాంతమునో ప్రచారము చేయాలని కొందరు యువక చిత్రకారులు, రచయితలు భ్రమపడుతూన్నట్లు ఈయనలో అవి పెడదారులు తొక్కలేదని వీరి చిత్రములన్నవి విశదమౌతుంది

రామమూర్తిగారి చిత్రములలోని రేఖలు బహు సున్నితమైనవి ప్రతి రేఖలో ఉహ పోహలూ తెలిసిన మిత్రులు ఆ సందేశాన్ని ఈ విధంగా పూరించారు

"మహాత్మాజీ ప్రవచనాలను అనుసరించి మనదేశం ప్రపంచం అంతట్లోమా ప్రముఖ దేశంగా వర్ధిల్లగలదని నేను విశ్వసిస్తున్నాను"

పంతులుగారు ఇక మూడు నాలుగు రోజులకు పోతారనగా స్థానిక ప్రముఖ న్యాయవాది ఒకరు తమ ఆరోగ్యాదికముల విచారించబోగా ఇల్లా అన్నారట

నా ఆరోగ్యం క్షీణిస్తోంది ఇకఎన్నాళ్ళో బ్రతుకనుకొంటాను శక్తి ఉడిగిపోయింది దేశంలో ప్రబలిన అవినీతిని నిర్మూలించడానికి ఏమీ చేయలేక పోయానే అనే చింతగా వుంది '

సు భావము పరువమై ఉంటుంది ఎక్కడా అపళ్ళతి గోచరించదు సంయమనము అలంకరణము భావము, అగసౌష్టవము, వర్ణనమ్మేళనము అన్ని పరిణతికి వచ్చి చిత్రములో భాసిల్లుతాయి రూపచిత్రములో కూడా వీరు (అద్వితీయులు అతి ముఖ్యమైన రేఖలలో పోలికను, వ్యక్తిగత స్వత్వము చక్కగా చిత్రించగలిగిన దిట్ట ఉత్తమ శ్రేణికి చెందిన చిత్రకారులలో రెండు తరగతులవారు కనిపిస్తారు కొందరు వారి శక్తిగా రెండుగతులు దానికి అనుకూల పరిస్థితులు కల్పించుకుంటారు ఆదర్శము చెదిరిపోకుండా శ్రమించినవి చేస్తారు చేసిన చిత్రాలు ప్రదర్శించి వాటి వల్ల నిత్యజీవితావసరాలు కూడా పొందుతూ చక్కని కృషి చేస్తూంటారు వీరు నిర్మించిన ఎక్కువగా అక్షరం వైపు అధికోత్సాహం గురుతారు మరి కొందరు ఏకాంతమే వచ్చినవాళ్లు వారికి జీవితమే ఆశ్రమము, ఋషి వాటిక వారి లోని శక్తులను ఇతరులు ప్రబోధించాలి అనుకూల వాతావరణము ఏర్పడితేనే కృషి చేయగలుగుతారు లేకపోతే వారి ప్రతిభ నిర్జీవంగా ఉండిపోతుంది కాలము తిరగబడి అన్ని కలిసివస్తే ముక్కోటి దేవతలు వచ్చి ఒక్క రాత్రిలోనే పాలకొల్లు గోపురము కట్టినట్లు అనతి కాలములోనే అద్భుతమయిన కృషిచేస్తారు ఆంధ్ర చిత్రకారులలో కొందరు రెండవ ఆదర్శ సంతతికి చెందినవాళ్లు రామమూర్తి గారికి శిష్యులు కూడా చాలా ప్రాబల్యము ఉంది ప్రస్తుతము శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారి శిలాప్రతిమ తయారుచేస్తున్నారు అది ఎంతో చక్కగా తయారవుతోంది వీరు ఎంత శ్రమించి కృషి చేస్తే అంత గొప్పచిత్రాలు తయారవుతాయి అని ఆంధ్ర చిత్రకళాధిదేవతకు అమూల్య భరణములు అవుతాయి వీరు నూతనోత్సాహముతో కృషిచేయటము ల్ల తెలుసునాట అనేక మంచి యువక చిత్రకారులకు సుగమమైన పథము చూపవలసివారవుతారు దేశంలో వీరింటి ప్రతిభావంతుల కృషి మా కూడెను

"కృషితో నాస్తి దుర్భిక్షం' అన్నలోకోక్తిని నాకు విశ్వాసము ఎక్కువ చక్కని కృషిచేసే అవకాశము పరమేశ్వరుడు వీరికి కలిగించుగాక

నాకిష్టంలేనివి

(10వ పేజీ తరువాయి)

మర్యాద మనం ఇంకా ఇవ్వలేకుండా ఉన్నాం ఇవ్వటానికి పోర్చుకోడం ప్రయత్నిస్తున్నట్లు కనపడటం లేదు కూడా

ఎప్పుడో అవబోయే టీపార్టీనిగురించి ఇప్పటినుంచీ మాట్లాడుతూ తప్పరిస్తూ ఉంటాం తినడానికి వచ్చినట్లే వస్తాం టీపార్టీలకు ఇక టపార్టీవాడు తోడేళ్ళలాగా తింటాంగాని మనుష్యుల్లాగా తినం దొరలు దొరసానులు తింటుంటే దేవతలు అప్సరసలు తింటున్నట్టుంటుంది ఉన్నది ఉన్నట్లు చెప్తున్నాను అభిజాత్యం తెచ్చుకోకండి నేను అబద్ధం ఆడితే తప్పుమీది మీగు నిజం చెప్పని వారు మనది ఆకలితో దహించుకుపోయే దేశమని మీకంటే ఎక్కువ తెలుసు నాకు బాధకూడా పడుతూ ఉంటాను కాని నాకు టీపార్టీ అంటే ఎందుకు ఇష్టంలేదో చెప్పటం ముఖ్యమయిందప్పుడు అసహ్యమయిందేదీ నాకు సరిపడదు మన టీపార్టీలు అసహ్యకరంగా ఉంటాయి

పోనీ తినడం చేత కాకపోతే నలుగురూ కలిసినప్పుడు మాట్లాడుకోటమయినా చేతగాదు కుండా అంటే అదీలేదు మొత్తం మీద చూస్తే ఏదో గొణుగుడు ఉంటుంది గాని, సంపూర్ణమైన వ్యక్తిత్వాన్ని చూస్తే ఏదో చచ్చిపోయినంత నిశ్శబ్దత ఆలోచన లేదు-అభిప్రాయాలలేవు హాస్యంఏనాడో ఎగిరిపోయింది అభిమానం అహంభావం ఎక్కువ అందరూ తినేందుకువచ్చినజంతువులనిఅందరూ మరిచేపోతారు నిశ్శబ్దంగా ఉంటే, లోపల ఏదో సంభవమైన తెలివి ఉందన్నీ అవతలివాడు అనుకుంటాడని పెద్ద అపోహ ఇక ప్రతివాడికీ జ్ఞాపకం ఉండేది వాడిజీతం వాడికి ఇంకా కడుపు ఉంటే తారతమ్యం ఇంక కలయిక ఎలా వస్తుంది? మాట్లాడటం ఎలావస్తుంది? ఈమాత్రానికే మళ్లాగూర్ఖచారులు, కబుర్లు చేరేసేజాగూను పోలలసిందేదో మనపెద్దలవాడే పోయింది ఒకళ్లు కుట్రపన్ని ఇంకొకళ్ళదగ్గర్నుంచి లాక్కుపోయేందుకు ఇప్పుడు ఎవ్వడిదగ్గరా ఏమీలేదు ఇంక మందరున్నాయి మనకు రాకలసినవి వచ్చేదోజాలు అప్పటిదాకా ఈ కబుర్లు మోపేవాళ్లు టీపార్టీలకు రాకపోతే బాగుండు

ఇదిలా ఉండగా, ఈ ఆడవాళ్లొకటి వీళ్లు టీపార్టీకొచ్చారంటే అంతాబిగించే భారత స్త్రీతత్వం మారాలని నేను కోరటంలేదు పరాధీన స్థితినుంచి తనవ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ వస్తున్నది మన స్త్రీయే ఆమెలో అన్ని సుగుణాలు తను ప్రాయంలో మేళవింపబడి ఉన్నాయి వీటిలో నాకు చాలా ముఖ్యమని తోచేది అదొకవిధమైన లజ్జతో మిళితమైన ధైర్యం మనకు పైకి కనపడేది లజ్జ అత్యవసరమైనప్పుడుతప్ప ధైర్యం పైకిరాదు ఈ విషయంలో వీళ్ల నైజం బజార్లో అమ్మేశాన్ని "స్వీట్సు' లాంటది పైనంతా ఫ్రంచదారతో చేయబడ్డ పదార్థం ఉండి, లోపల తినగా తినగా వచ్చేది, ఏబాదం పుకో! పైకి లజ్జే కనపడటం చేత జాగ్రత్తగా ఎరికిన కళ్లనుకుంటాం అయినా దినివల్ల అంతనష్టంలేదు అవసరమైనప్పుడు ఆ ధైర్యం బయటకు రానేవస్తుంది

కాని ఈ టీపార్టీలకొచ్చే వాళ్లు అదొక రకమైన ఆడవాళ్లు వీళ్లల్లో రెండు జాతులు మనుష్యుల్లో మెలగడానికి అవసరమైన ధైర్యంకన్నా ఎక్కువ చూపెట్టి "మేము ఆడవాళ్ళమయినా మీతో మెలగగలం సుమీ" అని మనల్ని హడలకొట్టేవాళ్లు—"మేస్కులైక్ ప్రాట్టర్స్ అంటారు వీళ్లని నేను 'యాం పిస్" అని పేరు పెట్టుకున్నాను వీళ్ళకి ఇంక రెండో రకంవాళ్లు తగినంత ధైర్యం అలవు లేకపోయినా ఉన్నట్లు నటించటానికి తంటాలు పడేవాళ్లు ఈ రెండుజాతుల వాళ్ళలోనూ అసహజత ఎక్కువ ఒకళ్లు కేకలు వేస్తారు అనవసరపు అభినయం చేస్తారు, వికటాట్టహాసం చేస్తారు ఇంకా కృతిమించి రాగానపడ్డవాళ్లు మగవాళ్ల బట్టలు కూడా వేసుకుంటారు పార్టీలకు మగవాళ్ళని తిసేందుకు వచ్చినట్టు కన్పిస్తారు రెండోరకంవాళ్ళు పనులు లాక్కుంటారు భూమికేసి మేఘాలకేసి చూస్తారు పలకరిస్తే ఫలకొచ్చు, పలక్కపోవచ్చు ప్రతి మగవాడూ వీళ్లని పృథ్వీరాజులాగా ఎత్తుకుపోయేందుకు వచ్చాడనే వీళ్ల అభిప్రాయం, పాపం! కొంచెం వయస్సు ముదిరిన మగవాళ్లమీద కొద్దిగా నమ్మకం చూపెడతారు లోపల గుటకలు వేసే వాళ్లల్ల కన్నవ అపాయం ఉందని పుస్తకాలు చదువుకునేవాళ్ళకి వీళ్ళకంటేలుసు! ఏ విధంగా చూసినా మనస్సుకు ఆహ్లాదం కలిగించేదేమీ లేదు ఈ టీపార్టీల్లో అందుకే ఇవంటే నాకు అయిష్టం

అద్దం - భయమా ?

కొంతమంది స్త్రీలు అద్దంలో ముఖాన్ని చూచుకొనటానికి భయపడతారు వారు ఎంత బాగుగా ప్రయత్నించినా వారిజుట్టు లొంగకుండా చింపిరిగా ఉంటుంది అయినప్పటికీ దీనికి చక్కగా పరిశోధింపబడిన సులువైన నివారణోపాయం ఉన్నది. 71 సంవత్సరాలనుండి జనాభాసమస్త వేలకొలది స్త్రీలజుట్టును ఆరోగ్యవంతంగానూ అందంగానూ ఉంచుతున్నది ఆ ప్రయోజనమున్నే మీరు కూడా దానివలన పొందుతారు

బాలుసుం
బలవర్ధక గుణాలుగల కేశతైలము
అసలురకం పొందుటకు కృషిచెయ్యండి
సి కె సెన్ & కం లిమిటెడ్,
బబాసుసుం హౌస్ : కలకత్తా 12
ప్రం ఏ — 29 కు బిడో లా

కాసబిన్
ప్రసిద్ధమైన దగ్గు మందు
ఇదిజలుబు దగ్గు, ప్రాంభదశలోను ముదిరినను రోమ్ము ప్రక్షిశము, న్యూమోనియా, కళ్ళువాయిదగ్గు, పుబ్బరము తదితర క్షయసంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స
బెంగాల్ కెమికల్
కలకత్తా బాంబాయి
ఏజంట్లు ఎ దేశాయ్ గాండర్ అండ్ కో, 41 బందరవీధి మద్రాసు

ఇప్పుడు వెంటనే నశింపజేయుట, ఇకముందు రక్షణీయముగానుండుట యీగుణములు
*ఒక్క క్రొత్త ఫ్లిట్ లో గలవు
కీటకములనన్నింటిని చంపును
వైద్రమ మరియు డిడిటి
స్టాండర్డ్ — వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

మద్రాసు ఏజంట్లు కార్ అండ్ కో 3 తంబుచెట్టివీధి మద్రాసు 1
మద్రాసు స్టాకిస్టులు ఎం పి దళార్ 100 నైనియప్పనాయక్ వీధి పి టి మద్రాసు